పోషకాహారంతోనే ఆరోగ్యం

సమావేశంలో పోషణ్ పక్వాడా ప్రాముఖ్యతను వివరిస్తున్న సీడీపీవో స్వాతి

జవహర్‌నగర్, ఏప్రిల్ 9: పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన జీవనం పొందవచ్చని, పిల్లల్లో పోషకాహార లోపాల్ని గుర్తించి బల వర్ధకమైన ఆహారాన్ని అందించాలని అల్వాల్ ప్రాజెక్ట్ సీడీపీవో స్వాతి పిలుపునిచ్చారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ అంబేద్కర్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ జయ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీడీపీవో స్వాతి, సూపర్ వైజర్ ధనలక్ష్మి హాజరయ్యారు. కార్యక్రమంలో హెల్పర్ నాగమణి, బాలింతలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ మేకల సునీత

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 9 : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సహకారంతో డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని కార్పొరేటర్ మేకల సునీతారామయాదవ్ అన్నారు. డివిజన్ పరిధిలోని మల్లికార్జుననగర్‌లో రూ.42లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆమె బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

నాచారంలో బీసీ సంఘాల జేఏసీ ఏర్పాటు

నాచారంలో సమావేశమైన బీసీ సంఘాల నాయకులు

రామంతాపూర్, ఏప్రిల్ 9: నాచారంలో నూతన బీసీ సంఘం జేసీసీని ఏర్పాటు చేశారు. బుధవారం నాచారంలోని బహుజన సాహిత్య అకాడమీ కార్యాలయంలో నాచారం బీసీ నాయకులతో సమావేశం నిర్వహించారు. దళిత సంఘాల జేఏసీ మాదిరిగానే.. బీసీ సంఘాల జేఏసీని కూడా ఏర్పాటు చేయాలని అందరూ అభిప్రాయం వ్యక్తం చేశారు. త్వరలో బీసీ సంఘాల జేఏసీ కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తామన్నారు .ఈ కార్యక్రమంలో నల్ల రాధాకృష్ణ , శ్రీనివాస్ , రమేష్‌గౌడ్, రాజబాబు పటేల్, కనుకుంట్ల విజయ కుమార్, మధు ముదిరాజ్, రమేష్‌నాయి, వెంకటేష్‌నేత, దళిత సంఘాల జేఏసీ కన్వీనర్ కరాటే శ్రీరామ్ పాల్గొన్నారు.

సమాన విద్య అంశంపై వ్యాసరచన పోటీలు

పోటీలు నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

మేడ్చల్, ఏప్రిల్ 9 : గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 'ఈక్వల్ అక్సెస్ టూ ఎడ్యూకేషన్' అనే అంశంపై వివిధ రకాల పోటీలు నిర్వహించారు. వ్యాస రచన, కవితా పోటీ, చిత్రలేఖన పోటీ, ప్రకటన పోటీ, నాటకం తదితర పోటీలను నిర్వహించారు.కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి శ్రీ టీవీ రెడ్డి, డైరెక్టర్ సరోజా రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి, హెచ్‌వోఈ డాక్టర్.ఎమ్.సరిత , పీఆర్‌వో రవి సుధాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాంఅధికారి డాక్టర్ రాజేశ్‌పాల్గొన్నారు.

హనుమాన్ శోభాయాత్రను ప్రశాంతంగా జరుపుకోవాలి

ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ పరశురాం

ఘట్‌కేసర్, ఏప్రిల్ 9: హనుమాన్ శోభాయాత్రను నిర్వాహకులు ప్రశాంతంగా జరుపుకోవాలని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పరశురాం సూచించారు.ఘట్ కేసర్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం హనుమాన్ విజయోత్సవ శోభాయాత్ర నిర్వాహకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈనెల 12న జరిగే హనుమాన్ విజయోత్సవ శోభాయాత్ర జరగనున్నందున ప్రతి ఒక్కరూ శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో ఎస్సై నర్సింహ, నిర్వాహకులు పాల్గొన్నారు.

కామ్రేడ్ చంద్రరాజేశ్వరరావుకు ఘన నివాళి

కాప్రా,ఏప్రిల్ 9:నిజాం పునాధులను కదిలించి తెలంగాణ సాయుధ పోరాటంలో అగ్రగామిగా నిలిచి ప్రజల పక్షాన పోరాటం చేసిన కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వవీఎస్ బోస్ అన్నారు. ఏఎస్‌రావు నగర్ డివిజన్ కమలానగర్‌లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 31 వర్ధంతి కార్యక్రమాన్ని బుధశారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జి.దామోదర్ రెడ్డి, శంకర్రావు, ధర్మేంద్ర, సత్య ప్రసాద్ ,నరసింహ ,రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

రాజేశ్వరరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతాం: ఎమ్మెల్యే

మీర్‌పేట డివిజన్‌లో భూగర్భ డ్రైనేజీ పనులను కార్పొరేటర్ ప్రభుదాస్‌తో కలిసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్, ఏప్రిల్ 9: ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్లో దశలవారీగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా ఆయన బుధవారం మీర్పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్‌లోని హెచ్‌బీకాలనీ ఫేజ్-1 ఓం శాంతి బిల్డింగ్ వద్ద రూ.2 లక్షలతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ జి. శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానన్నారు.అనంతరం కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ ప్రభుదాస్ మాట్లాడుతూ సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామని,డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే, డివిజన్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ వేణుగోపాల్, ఏఈ లింగారావు, కాలనీ అధ్యక్షులు శివరాం ప్రసాద్, ప్రతాప్ రెడ్డి, శివప్రసాద్, ఎన్ ఎన్ చారి, హరికృష్ణ, కాళిదాస్, దేవేందర్ కుమార్, బాలయ్య గౌడ్, చారి, మల్లేశ్‌గౌడ్, పూస రమేశ్, బీఆర్ఎస్ నాయకులు జంపాల్ రెడ్డి, నిసార్ అహ్మద్ గోరి, నవీన్, కాలనీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బండారి

రామాలయంలో పట్టాభిషేకం

ఉప్పల్: ఉప్పల్ రామాలయంలో బుధవారం జరిగిన పట్టాభిషేకం కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలు కల్పిస్తాం

చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి, ఏప్రిల్ 9 : పేదలకు మెరుగైన వైద్య సేవలు కల్పిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం బోయిన్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో సి.శ్రీనివాస్ రూ. 85 వేలు, ఎమ్. మధుసూదన్ రూ. 45 వేల సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్, జేఏసీ అధ్యక్షుడువెంకన్న, పరశురాం రెడ్డి, కిశోర్, అమీనుద్దీన్, చిన్న యాదవ్, సురేశ్, బాలకృష్ణ, బంటి, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

కేఎల్ ఆర్ వెంచర్ మీదుగా బస్ సౌకర్యం

బస్సు సౌకర్యాన్ని ప్రారంభిస్తున్న ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ రామారావు

మేడ్చల్, ఏప్రిల్ 9: మేడ్చల్ పట్టణంలోని కేఎల్ఆర్ వెంచర్, జయశంకర్ చౌరస్తా మీదుగా సికింద్రాబాద్‌కు బస్సు సౌకర్యాన్ని మేడ్చల్ డిపో అసిస్టెంట్ మేనేజర్ రామారావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం 8.40, 9.10 గంటలకు రెండు సర్వీసులు నడుపనున్నట్టు తెలిపారు. కాలనీ వాసుల డిమాండ్ మేరకు బస్సు సౌకర్యాన్ని కల్పించామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాలనీవాసులు మాట్లాడుతూ కేఎల్ఆర్ వెంచర్, జయశంకర్ చౌరస్తా మీదుగా నూతన బస్సు సౌకర్యాన్ని ప్రారంభించడంపై కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. పలు కాలనీల ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులకు ఎంతో ఉపయోగకరమని ఆర్టీసీ డిపో అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. తెలిపారు.

ఈ కార్యక్రమంలో పంతులు మాధవ శర్మ, కాలనీ వాసులు సత్యపాల్ రెడ్డి, మురళి, మహిపాల్ రెడ్డి, రాంప్రాద్, ప్రవీణ్, సాయి, సచిన్, రాజశేఖర్ రెడ్డి, శ్రీకాంత్, రమణారెడ్డి, నిశిత, బుచ్చిరెడ్డి. మోహన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ సేటు, మహేష్. బాలాజీ నగర్, రాఘవేందర్‌నగర్ కాలనీల వాసులు పాల్గొన్నారు.

బాటసారుల దాహార్తిని తీర్చడమే లక్ష్యం

అవుషాపూర్‌లో చలివేంద్రం కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి



రామంతపూర్‌లో చలివేంద్రం ప్రారంభించి నీరుపోస్తున్న ఉప్పల శ్రీనివాస్ గుప్తా

ఘట్‌కేసర్,ఏప్రిల్ 9: బాటసారుల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా వైఎస్ రెడ్డి ట్రస్ట్ నిరంతరం కృషి చేస్తున్నట్లు మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అవుషాపూర్‌లో వైఎస్‌రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన చలివేంద్రం కేంద్రాన్ని ఆయన బుధ వారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కావేరి, నాయకులు మచ్చేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకట్ రెడ్డి,రాజశేఖర్, సాయిలు, మహేశ్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

రామంతాపూర్ ఏప్రిల్ 9: ఐవీఎఫ్ ఇంటర్నేషనల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రామంతాపూర్‌లో బుధవాం ఐవీఎఫ్ తెలంగాణ శాఖ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా చలివేంద్రాన్ని ప్రారంభించారు కార్యక్రమంలో ఐవీఎఫ్ ప్రతినిధులు నరసింహ, కిషన్, శ్రీనివాస్, రమే శ్, శ్రవణ్, నగేశ్‌గుప్తా,సంతోష్ పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ మండల సమావేశం

మేడ్చల్, ఏప్రిల్ 4 : ఈనెల 14వ తేదీన ఆలియాబాద్ చౌరస్తాలో జరిగే బీఆర్ఎస్ సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విచ్చేస్తున్న సందర్భంగా మేడ్చల్ మండల స్థాయి బీఆర్ఎస్ సమావేశాన్ని నిర్వహించనున్నట్టు మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం గురువారం ఉదయం 10 గంటలకు మేడ్చల్‌లోని పార్టీ కార్యాలయంలో జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి మండలంతో పాటు మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీల చెందిన నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని ఆయ కోరారు.

13న కాప్రా చెరువు వద్ద 'ఆర్ఆర్ఆర్

కాప్రా, ఏప్రిల్ 9: ఈనెల 13న ఉదయం 7 గంటలకు కాప్రా చెరువు వద్ద 'రన్ రిస్టోర్ రివైవ్' (ఆర్ఆర్ ఆర్) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కాప్రా చెరువు పరిరక్షణ సమితి (కాప్రా లేక్ రివైవల్ గ్రూప్) ప్రతినిధి మనోజ్ఞ రెడ్డి తెలిపారు. కాప్రా చెరువు పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా ఈసీఐఎల్ రన్నర్స్ కు చెందిన 30 మంది రన్నర్స్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసిటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (నైపర్) విద్యార్థులు కాప్రా చెరువు వద్ద చెరువు పరిరక్షణ కోసం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు.

హెచ్‌సీయూ భూముల కమిటీని వ్యతిరేకిస్తున్నాం

రామంతాపూర్, ఏప్రిల్ 9: హెచ్‌సీయూ భూముల వివాదంపై ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్న కమిటీకి తాము వ్యతిరేకమని ఏబీవీపీ నాయకులు స్పష్టం చేశారు. బుధవారం రామంతాపూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏబీవీపీ ప్రతినిధి అఖిల్ మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తల కమిటీ మాత్రమే అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ కమిటీని రద్దు చేసి నూతనంగా నిపుణులతో కూడిన కమిటీని వేయాలనీ డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో పలువురు ఏబీవీపీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

ఘట్‌కేసర్ పట్టణంలో పెట్రోలు ధరలు తగ్గించాలని ఆటోకు తాళ్లు కట్టి లాగుతూ నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు.

సీపీఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ, గ్యాస్‌బండతో నిరసన తెలుపుతున్న నాయకులు

జవహర్‌నగర్, ఏప్రిల్9:అంతర్జాతీయంగా గ్యాస్, చమురు ధరలు తగ్గుతుంటే భారతదేశంలో పెరగడం విడ్డూరంగా ఉందని, బీజేపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ధరలను తగ్గించి, ఒకేసారి పెంచడంతో పేద ప్రజలు భరించలేరని, వెంటనే కేంద్ర ప్రభుత్వం చమురు ధరలను తగ్గించాలని సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి తోటపల్లి శంకర్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్, చమురు ధరలను పెంచడాన్ని నిరసిస్తూ మహిళా సమైక్య కాప్రా మండల అధ్యక్షురాలు జయమ్మ ఆధ్వర్యంలో జవహర్ నగర్ కార్పొరేషన్ ప్రధాన రహదారిపై గ్యాస్, కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడు తూ నిత్యవసర ధరలు పెరగడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, బీజేపీ ప్రభుత్వం హిందువుల పేరుతో పబ్బం గడుపుకోవడమే తప్పితే దేశ ప్రజలకు చేసిందేమీ లేదంటూ దుయ్యబట్టారు. పేదలకు తిండి, విద్య, ఆరోగ్యం దూరం చేయ డమే లక్ష్యంగా బీజేపీ ప్రభుత్వం పనిచేస్తూ దక్షిణ భారత దేశంలోని వ్యాపారస్థులకు లక్షల కోట్లు కట్టబెట్టడం కోసమే పనిచేస్తుందని ప్రశ్నించారు. పెంచిన గ్యాస్, చమురు ధరలు తగ్గించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి స్వరూప, ఎల్లయ్య, సత్యం, సాగర్, మల్లిక, భారతమ్మ, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్: కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ స్థానిక సీపీఎం నాయకుల ఆధ్వర్యంలో ఘట్‌కేసర్ పట్టణంలో ఆటోకు తాళ్ళు కట్టి లాగుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి ఎన్.సబిత మాట్లాడుతూ ముడి చమురు ధరలు 2024 నుంచి తగ్గాయని, ఇటీవల మళ్లీ తగ్గినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి సిలిండర్ పై రూ.50 పెంచి పేదల నడ్డి విరిచిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల సబ్సిడీ, సబ్సిడీయేతర వినియోగదారు లపై తీవ్ర ప్రభావం పడనున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభంతో ప్రజలు అల్లాడుతుంటే ఉపాధి పెంచి ధరలను తగ్గించాల్సింది పోయి కేంద్రం గ్యాస్ ధరలను పెంచి ప్రజలపై భారాన్ని వేస్తున్నదని విమర్శించారు.ఈకార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు యాదగిరి నా యకురాలు బి.సునీత,గట్టుమైసమ్మ ట్రాన్స్ పోర్ట్ యూనియన్ (సీఐటీయూ)అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్,కోశాధికారి బూ డిద స్వామి, కమిటీ సభ్యులు నర్రా శేఖర్, బాల్‌రాజ్, ఎండీ నయన్, పాషా, వెంకటేశం, వెంకయ్య, గంగాధర్ రాజు, దశరథ పాల్గొన్నారు.

పలుచోట్ల సీపీఎం,సీపీఐ ఆధ్వర్యంలో నిరసన

గాంధీనగర్‌లో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ

గాంధీ నగర్‌లో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ దృశ్యం

కాప్రా, ఏప్రిల్ 9: డాబీఆర్ అంబేద్కర్‌ను అవమానించేలా పార్లమెంట్‌లో మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజు అన్నారు. బుధవారం గాంధీనగర్‌లో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.... దేశం పట్ల గౌరవం లేని వారు మాత్రమే తమ దేశ రాజ్యాంగాన్ని విమర్శిస్తారని, ఇలాంటివారు చట్టసభల్లో ఉంటే దేశానికి ప్రమాదమని, కేంద్ర హోం మంత్రి పదవి నుంచి అమిత్‌షాను తొలగించి బీజేపీ ప్రాయశ్చిత్తం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజిరెడ్డి,జీ.సత్యనారాయణ,నాగశేషు తదితరులు పాల్గొన్నారు.

పూడికతీత పనులు వేగవంతం చేయాలి

కేపీహెచ్‌బీ కాలనీ : వర్షాకాలంలోపు కాలువల్లో పూడికతీత పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ శిరీషబాబురావు అన్నారు. బుధవారం వర్షపు నీటి కాలువల పూడికతీత పనులను ఆమె పరిశీలించారు. శ్రీహరి నగర్, హబీబ్ నగర్, శక్తి నగర్‌లో రూ.1.20 కోట్ల చేపట్టనున్న సీసీ రోడ్లు, వర్షం నీటి కాలువ అభివృద్ధి పనులను కార్పొరేటర్ ప్రారంభించారు. ప్రగతి నగర్ శక్తి నగర్, హబీబ్ నగర్ ప్రాంతాలలో ప్రతి ఏటా వరద నీటి ముంపు సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎమ్మెల్యే కృష్ణారావు సహకారంతో త్వరలోనే ఈ ప్రాంతాల్లో ముంపు సమస్యలు తీరుతాయన్నారు.

అందుబాటులో ఉంటూ..సమస్యలు పరిష్కరిస్తా



ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన వివిధ కాలనీలు, సంక్షేమ సంఘాల సభ్యులు

దుండిగల్ : ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని కార్యాలయం లో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీలు, సం క్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్సీ రాజును బుధవారం ఆయన కార్యాలయంలో కలిశారు. పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. సానుకూలంగా స్పందించిన రాజు అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో జరగబోయే శుభకార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

ముంపు సమస్యలకు శాశ్వత పరిష్కారం

మియాపూర్ : ముంపు సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా వరద కాలువ నిర్మాణం చేపడుతున్నామని మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. ప్రజలకు ఇబ్బంది కలుగని రీతిలో వాటిని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కాలనీ మధ్యలో నుంచి డ్రైనేజ్ నిర్మాణానికి ఒప్పుకోమని వీడియా కాలనీ ప్రజలు తేల్చి చెప్పిన నేపథ్యంలో.. ఎస్ఎన్‌డీపీ అధికారులు, కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ బుధవారం కాలనీలో పర్యటించారు. గురునాథం చెరువు నుంచి పటేల్‌చెరువు వరకు చేపడుతున్న వర దనీటి కాలువ పనులపై సమీక్షించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజల వినతి మేరకు వరద నీటి కాలువ అలైన్మెంట్ మార్చేందుకు అధికారులతో సంప్రదించి ఎమ్మెల్యే తోడ్పాటుతో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు .ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పనులను చేపడతామని శ్రీకాంత్ పేర్కొన్నారు . కార్యక్రమంలో ఉమా కిషన్ ,సుప్రజ, రమేశ్, రవీందర్ రెడ్డి, జగన్, ఎంవీ రావు, సాల్మాన్ పాల్గొన్నారు.

స్థానికులు, అధికారులతో కలిసి పర్యటిస్తున్న కార్పొరేటర్ శ్రీకాంత్

IN THE COURT OF THE HON'BL III ADDL SENIOR CIVIL JUDGE R.R.DISTRICT, AT: L.B.NAGAR
IA NO. 208 OF 2022
IN
O.S .NO. 700 OF 2020
BETWEEN:
Mohammed Ali Akbar ...Petitioners/Plaintiff
AND
Sabbani Komaraiah(Died) Rep.by his Lrs Sabbani Koteshwar Rao and two others ...Respondents/Proposed Defendants no. 2 to 4
To
Sabbani Vishvanath S/o. S. Komaraiah, Age:43 yrs,Occ: Private Employee, R/o H.No.25-40/3/2/194,Plot no.19,Adharsh Nagar, East Anandh Bagh, Malkajigiri, Medchal-malkajigiri Dist.-500047.
..Respondent/Proposed Defendant no.3
Whereas the above named the Petitioner/plaintiff has filed above IA No. 208 of 2022 in OS.No. 700 of 2020 before Hon'ble III Addl.Senior civil Judge, R.R.Dist at .L.B Nagar petition for to bring the Legal heirs of late Sabbani Komaraiah in the above suit. The Hon'ble court was pleased to direct to take out notice through paper publication hence take notice in above case and case is posted on 28.04.2025. Kindly appear in person or through your counsel on the said date at 10.30 am.
// By order of court. //
P.NARSIMHA REDDY, M.VIDYA SAGAR RAO
Advocates
Flat No. 501, Vaishnavi Emerald Apartment, Telecom Colony, Saroor Nagar, Hyderabad-50003. Ph: 9640528581

IN THE COURT OF THE HON'BL III ADDL SENIOR CIVIL JUDGE R.R.DISTRICT, AT: L.B.NAGAR
IA NO. 207 OF 2022
IN
O.S .NO. 700 OF 2020
BETWEEN:
Mohammed Ali Akbar ...Petitioners/Plaintiff
AND
Sabbani Komaraiah(Died) Rep.by his Lrs Sabbani Koteshwar Rao and two others ...Respondents/Proposed Defendants no. 2 to 4
To
Sabbani Vishvanath S/o S. Komaraiah, Age:43 yrs,Occ: Private Employee, R/o H.No.25-40/3/2/194,Plot no.19,Adharsh Nagar, East Anandh Bagh, Malkajigiri, Medchal-malkajigiriDist.-500047.
..Respondent/Proposed Defendant no.3
Whereas the above named the Petitioner/plaintiff has filed above IA No. 207 of 2022 in OS.No. 700 of 2020 before Hon'ble III Addl.Senior civil Judge ,R.R.Dist at .L.B Nagar for Condone the delay in filling Lr.Petition in the above suit. The Hon'ble court was pleased to direct to take out notice through paper publication hence take notice in above case and case is posted on 28.04.2025. Kindly appear in person or through your counsel on the said date at 10.30 am.
// By order of court. //
P.NARSIMHA REDDY, M.VIDYA SAGAR RAO
Advocates
Flat No. 501, Vaishnavi Emerald Apartment, Telecom Colony, Saroor Nagar, Hyderabad-50003. Ph: 9640528581

IN THE COURT OF THE HON'BL III ADDL SENIOR CIVIL JUDGE R.R.DISTRICT, AT: L.B.NAGAR
IA NO. 209 OF 2022
IN
O.S .NO. 700 OF 2020
BETWEEN:
Mohammed Ali Akbar ....Petitioners/Plaintiff
AND
Sabbani Komaraiah(Died) Rep.by his Lrs Sabbani Koteshwar Rao and two others ...Respondents/Proposed Defendants no. 2 to 4
To
Sabbani Vishvanath S/oS. Komaraiah, Age:43 yrs, Occ: Private Employee, R/o H.No.25-40/3/2/194,Plot no.19, Adharsh Nagar, East Anandh Bagh, Malkajigiri, Medchal-malkajigiri Dist.-500047.
..Respondent/Proposed Defendant no.3
Whereas the above named the Petitioner/plaintiff has filed above IA No. 209 of 2022 in OS.No. 700 of 2020 before Hon'ble III Addl.Senior civil Judge ,R.R.Dist at .L.B Nagar petition for to set aside the abatement order dt. 9-01- 2022 in the above suit. The Hon'ble court was pleased to direct to take out notice through paper publication hence take notice in above case and case is posted on 28.04.2025. Kindly appear in person or through your counsel on the said date at 10.30 am.
// By order of court. //
P.NARSIMHA REDDY, M.VIDYA SAGAR RAO
Advocates
Flat No. 501, Vaishnavi Emerald Apartment, Telecom Colony, Saroor Nagar, Hyderabad-50003. Ph: 9640528581